




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
ఏప్రిల్ 26, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-






## కేసీఆర్ ఇప్పుడు మనిషి కాదు..

- ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆయన రారు: కవిత నిప్పులు
- టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సేన) పార్టీని ప్రకటించిన కవిత
- తెలంగాణ ఆత్మను బీఆర్ఎస్ కోల్పోయిందని ఎద్దేవా
- కేసీఆర్ ఒక మర మనిషి అంటూ ఘాటు వ్యాఖ్యలు
- తెలంగాణ ఆత్మను కాపాడేందుకే కొత్త పార్టీ అని వెల్లడి

తెలంగాణ రాజకీయ యవనికపై ఒక భారీ విస్ఫోటనం సంభవించింది. బీఆర్ఎస్ పార్టీకి కొంత కాలం క్రితం రాజీనామా చేసిన కల్వకుంట్ల కవిత, తెలంగాణ రాజకీయాల్లో తన ప్రయాణాన్ని అధికారికంగా ప్రారంభించారు. తన తండ్రి కేసీఆర్ పైనే తిరుగుబాటు జెండా ఎగురవేసి సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్ వేదికగా జనసముద్రం సాక్షిగా ఆమె తన కొత్త పార్టీ 'తెలంగాణ రాష్ట్ర సేన' (౧=ూ) పేరును ప్రకటించి, రాజకీయ వర్గాలను ఆశ్చర్యంలో ముంచెత్తారు.

2లో



## మే 9న తెలంగాణకు ప్రధాని మోడీ..


2లో

- పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాట్లు
- అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు
- బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం పెంచే పర్యటన

## 'హెచ్1బీ' కష్టాలు

### మూడేళ్ల నిషేధం విధించాలంటూ అమెరికా కాంగ్రెస్‌లో బిల్లు

న్యూఢిల్లీ: అమెరికాలో స్థిరపడాలనే భారతీయ టెక్నాలజీ నిపుణుల ఆశలపై నీళ్లు చల్లేలా అగ్రరాజ్యం కీలక అడుగులు వేస్తోంది. వీసా వ్యవస్థ ప్రక్షాళన పేరుతో నూతన హెచ్1బీ వీసాల జారీపై






## స్కై రూట్ ఏరో స్పేస్ కార్యక్రమంలో సీఎం రేవంత్




హైదరాబాద్: శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరోస్పేస్ పార్క్‌లో స్కైరూట్ ఏరోస్పేస్ కంపెనీకి చెందిన విక్రం–1 రాకెట్ ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. దీనిలో భాగంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. 'ఆనంద్ మహీంద్రా బోర్డు చైర్మన్‌గా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. ఏరో స్పేస్ విభాగం లో కూడా స్కిల్ యూనివర్సిటీ సేవలను వినియోగించుకోవాలి. ఏరో స్పేస్ రంగానికి కావాల్సిన మనవరులను యూనివర్సిటీ ద్వారా అందిస్తాం. స్కిల్స్ కు సంబంధించిన అన్ని విభాగాలను స్కిల్స్ యూనివర్సిటీ పరిధి లోకి తీసుకువస్తాం. స్కిల్స్ యూనివర్సిటీ ని అద్భుతం గా తీసుకువస్తున్నాం. మల్లేపల్లి ఏటీసీ సెంటర్ ని సందర్శించాలి. ఐటీఐలను టాటా గ్రూప్ సహకారం తో ఏటీసీలు గా మారుస్తున్నాం. సిలబస్‌ను కూడా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మారుస్తున్నాం. విద్యా వ్యవస్థను సమూలం గా మారుస్తున్నాం. విద్యా ప్రమాణాలతో పాటు మహులిక సదుపాయాలు పెంచబోతున్నాం. ప్రతి విద్యార్థి పైన లక్షా 8 వేల రూపాయలను ప్రభుత్వం ఖర్చు పెడుతోంది' అని పేర్కొన్నారు.

## తెలంగాణలో ఎండల ఉగ్రరూపం..

# వడదెబ్బకు నలుగురి బలి

- రాష్ట్రంలో కొనసాగుతున్న తీవ్రమైన ఎండలు
- మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో 44.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- నాగర్‌కర్నూల్‌లో పిడుగుపాటుకు ఒక యువకుడి మృతి
- పలు జిల్లాల్లో 44 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు



తెలంగాణలో సూర్యుడు ప్రతాపం చూపిస్తున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండిపోతుండటంతో జనం అల్లాడిపోతున్నారు. వడదెబ్బ కారణంగా శనివారం ఒక్కరోజే నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. హనుమకొండ జిల్లాకు చెందిన సాదుల నరహరి (58), వరంగల్‌కు చెందిన ఎండీ యాకూబీ (63), మంచిర్యాల జిల్లా వాసి కొట్రంగి జయరాం (40), సూర్యాపేట జిల్లాకు చెందిన మామిడి నరసింహ (51) వడదెబ్బతో మరణించారు. వీరంతా పనులకు వెళ్లి అస్వస్థతకు గురైనట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మరోవైపు, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో గరిష్ఠంగా 44.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. కుమరంభీం ఆసిఫాబాద్, పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాల్లోని పలుచోట్ల 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు..

- 13 మందికి స్థానచలనం హైదరాబాద్ కలెక్టర్‌గా ఉన్న హరిచందన బదిలీ
- ఢిల్లీ తెలంగాణ భవన్ స్పెషల్ ఆఫీసర్‌గా సంజయ్ కుమార్
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు మారిన దాన కిషోర్
- ఖమ్మం, నిర్మల్, సంగారెడ్డి కలెక్టర్లకు స్థానచలనం

2లో

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పరిపాలనలో కీలక మార్పులు చేపట్టింది. ఈ మేరకు భారీ స్థాయిలో 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న దాసరి హరిచందన సహా పలువురు సీనియర్ అధికారులు, జిల్లా కలెక్టర్లకు కొత్త బాధ్యతలు అప్పగించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు గవర్నర్ పేరుతో ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ కుమార్ (1995 బ్యాచ్)ను ఢిల్లీలోని తెలంగాణ భవన్ స్పెషల్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. కార్మిక, ఉపాధి కల్పన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఎం. దాన కిషోర్ (1996 బ్యాచ్)ను సంజయ్ కుమార్ స్థానంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ప్రత్యేక ప్రధాన



## ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్..

- మంత్రి పదవిపై కోదండరాం ఏమన్నారంటే..!
- కోదండరాం, అజారుద్దీన్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలకు గవర్నర్ ఆమోదం
- తనకు మంత్రి పదవిపై ఆశ లేదన్న కోదండరాం
- ప్రజా ప్రయోజనాలే తనకు ముఖ్యమని వ్యాఖ్య

# మళ్లీ మొదటికి!

- వెనుతిరిగిన ఇరాన్... ముందుకు రాని అమెరికా
- డిమాండ్ల చిట్టాను పాక్‌కు ఇచ్చేసి పయనమైన ఇరాన్ మంత్రి
- పరోక్ష చర్చలకు ఆసక్తి చూపని ట్రంప్
- పాక్‌కు తన బృందాన్ని పంపబోమని వెల్లడి
- రెండో దఫా ప్రత్యక్ష చర్చలపై వీడని పీటముడి

ఇస్లామాబాద్/వాషింగ్టన్/దుబాయ్: పశ్చిమాసియాలో హార్మూజ్ దిగ్బంధం ఏ స్థాయిలో కొనసాగుతోందో పాకిస్తాన్ వేదికగా రెండో దఫా ప్రత్యక్ష చర్చలపై ప్రతిష్టంభన అదే స్థాయిలో కొనసాగుతోంది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి ఒకడుగు ముందుకేసి పాకిస్తాన్‌కు స్వయంగా విచ్చేసి ఆ దేశ ప్రధాని, ఆర్మీ చీఫ్‌లతో చర్చిస్తున్న వేళ సంతోషం వ్యక్తంచేసిన





## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు అంగీకరించాం

- రెండు రోజుల సమ్మెలోనే పలుమార్లు కార్మికులతో చర్చలు జరిపామని వెల్లడి
- కార్మిక సంఘాల ఎన్నికలు, 11 % పీఆర్సీ ప్రకటనకు అంగీకరించినట్లు వెల్లడి
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్న మంత్రి

# విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తున్న ప్రోబెల్స్ పాఠశాల యజమాన్యం

**గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డుల ప్రధానం**

**విద్యార్థులను ప్రోత్సహించేందుకే అవార్డుల అందజేత : ప్రిన్సిపాల్ శ్రీధర్**









వార్త మిర్రర్, మల్కాజిగిరి :

విద్యార్థులకు చదువుతోపాటు వారికి నైపుణ్యం ఉన్న రంగంలో రాణించేందుకు తమ పాఠశాల ఉపాధ్యాయులు, యజమాన్యం పూర్తిగా సహకరిస్తారని ప్రోబెల్స్ గార్డెన్ పాఠశాల నిర్వాకులు ప్రిన్సిపాల్ పురం శెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా తమ తమ తరగతులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు అవార్డులు ప్రధానం చేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని వారికి అందుబాటులో ఎన్నో ఏళ్లుగా తమ విద్యాసంస్థ నడిపిస్తున్నామని తెలిపారు. తమ పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, యోగ, సంస్కృతిక కార్యక్రమాల్లో రాణించేందుకు విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు చదువుని కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే జీవితంలో వారు అనుకున్న సాధిస్తారని పేర్కొన్నారు. విశాలమైన వాతావరణంలో అన్ని సౌకర్యాలతో విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహించేందుకు తమ ఉపాధ్యాయులు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారని తెలిపారు.2026- 27 అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. అన్ని వసతులు కలిగిన తమ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ప్రిన్సిపల్ శ్రీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన మూడవ తరగతి విద్యార్థిని బత్తుల దివ్యాంక యాదవ్ కు ప్రిన్సిపల్ శ్రీధర్ అవార్డు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## ‘హెచ్1బీ’ కష్టాలు

మూడేళ్ల పాటు నిషేధం విధించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు అమెరికా చట్టసభలో ప్రవేశపెట్టిన ‘హెచ్1బీ అబ్యూజ్ యాక్ట్2026’ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు చెందిన రిపబ్లికన్ పార్టీ సభ్యుడు ఎలీ క్రేన్ ‘హెచ్1బీ వీసా అబ్యూజ్ యాక్ట్2026’బిల్లును అమెరికా చట్టసభ(కాంగ్రెస్)లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు మరో ఏడుగురు రిపబ్లికన్ చట్టసభ సభ్యులు బ్రియన్ బాబిన్, బ్రాండన్ గిల్, వెస్లీ హంట్, కీత్ సెల్ఫ్, ఆండీ ఓగ్లెస్, పాల్ గోసర్, టామ్ మెక్‌క్లింటాక్ మద్దతుగా నిలిచారు. సహ ప్రాయోజకులుగా(కోస్పాన్సర్లుగా) సంతకాలు చేశారు. హెచ్1బీ వీసా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి, స్థానిక అమెరికన్ల ఉద్యోగాలను పరిరక్షించడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని ప్రతిపాదకులు చెబుతున్నారు. అమెరికన్ల స్థానంలో తక్కువ వేతనాలకు పని చేసే విదేశీ ఉద్యోగులను నియమించుకోవడానికి కార్పొరేట్ సంస్థలు హెచ్1బీ వీసా వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నాయని వారు ఆరోపిస్తున్నారు. ‘అమెరికన్లకు ఉద్యోగం ఇచ్చే అవకాశం ఉంటే, వారినే నియమించుకోవాలి’అని డిమాండ్ చేస్తున్నారు. విదేశీయులకు ఉద్యోగాలు ఇవ్వడాన్ని అరికట్టేందుకు మూడేళ్ల పాటు హెచ్1బీ వీసాల జారీని పూర్తిగా నిలిపివేసి, ఆ తర్వాత కఠిన నిబంధనలు అమలు చేయాలని బిల్లులో ప్రతిపాదించారు. ఈ నిబంధనల ద్వారా అమెరికా పౌరులకు ఉద్యోగాల్లో మొదటి ప్రాధాన్యత దక్కేలా చేయడమే బిల్లు లక్ష్యమని చట్టసభ సభ్యుడు ఎలీ క్రేన్ స్పష్టం చేశారు.

**హెచ్1బీకి కొత్త నిబంధనలు**

- ప్రతిఏటా జారీ చేసే 65,000 హెచ్1బీ వీసాల పరిమితిని ఏకంగా 25 వేలకు తగ్గించడం.
- వీసా దక్కించుకునే విదేశీ నిపుణుల కనీస వార్షిక వేతనం 2 లక్షల డాలర్లుగా ఉండాలి.
- ప్రస్తుతం అమల్లో ఉన్న లాటరీ విధానాన్ని రద్దు చేసి, ఎక్కువ వేతనం ఇచ్చే ఉద్యోగాల ఆధారంగా(వేజ్‌బేస్డ్) ఎంపిక ప్రక్రియ చేపట్టాలి.
- హెచ్1బీ వీసాదారులు తమ కుటుంబ సభ్యులను (డిపెండెంట్లు) అమెరికాకు తీసుకురావడాన్ని నిషేధించాలి.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు అంగీకరించాం

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం సహా పలు డిమాండ్లకు తమ ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు , అధికార ప్రతినిధులతో ఆయన వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రెండు రోజుల సమ్మెలోనే పలుమార్లు కార్మికులతో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి చిరకాల స్వప్నమైన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మిక సంఘాల ఎన్నికలు, 11 శాతం పీఆర్సీ ప్రకటన పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. ప్రభుత్వం డిమాండ్లకు అంగీకరించడంతో కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై మంత్రుల బృందం సుమారు 15 గంటలు చర్చించి వారి సమస్యలను పరిష్కరించి, సమ్మెను విరమింపజేశారని అన్నారు. ఆర్టీసీ కార్మికుల అంశాలపై ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కేడర్ సంబరాలు నిర్వహించాలని సూచించారు. ఆర్టీసీ కార్మికుల ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించిందని అన్నారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల ఎన్నికల నిర్వహణ, ఉద్యోగులకు 11 శాతం పీఆర్సీ ప్రకటనతో పాటు మిగిలిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గతంలో కార్మికులు 55 రోజుల పాటు సమ్మె చేస్తే గత ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. ఆ రోజు సమ్మె సమయంలో 30 మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వానికి శత్రుత్వం ఉండదని, వారు కూడా కుటుంబ సభ్యులే అన్నారు. ఆత్మహత్య చేసుకున్న డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని పొన్నం ప్రభాకర్ అన్నారు.

## ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్..

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రొఫెసర్ కోదండరాం, టీమిండియా మాజీ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్‌ల అభ్యర్థిత్వాలను రాష్ట్ర గవర్నర్ ఆమోదించారు. దీనికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ కూడా మరికొద్ది సేపట్లో విడుదల కానుంది. ఎమ్మెల్సీగా నియామకం ఖరారైన అనంతరం కోదండరాం మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు మంత్రి పదవిపై ఎలాంటి ఆశ లేదని, ప్రజా సమస్యలపై గొంతు వినిపించేందుకే ఎమ్మెల్సీ బాధ్యతను స్వీకరిస్తున్నట్లు స్పష్టం చేశారు. వ్యక్తిగత లాభం కంటే ప్రజా ప్రయోజనాలే తనకు ముఖ్యమని స్పష్టం చేశారు. మరోవైపు, ఇప్పటికే మంత్రిగా కొనసాగుతున్న అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ సీటు ఖరారు కావడంతో పెద్ద ఊరట లభించింది.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు..

ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ కుమార్ (1995 బ్యాచ్)ను ఢిల్లీలోని తెలంగాణ భవన్ స్పెషల్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. కార్మిక, ఉపాధి కల్పన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఎం. దాన కిషోర్ (1996 బ్యాచ్)ను సంజయ్ కుమార్ స్థానంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిశోర్ పూర్తి అదనపు బాధ్యతల్లో కొనసాగుతారు. ఈ బదిలీల్లో హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన (2010 బ్యాచ్) బదిలీ ప్రధానంగా నిలిచింది. ఆమెను కార్మిక, ఉపాధి కల్పన శాఖ కార్యదర్శిగా నియమించారు. దీంతో పాటు రెవెన్యూ (విపత్తుల నిర్వహణ) శాఖ కార్యదర్శిగా కూడా ఆమెకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. మరోవైపు ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి (2018 బ్యాచ్)ని ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీగా బదిలీ చేసి, గనులు మరియు భూగర్భ వనరుల శాఖ డైరెక్టర్‌గా, తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (౧+వీణజ) వీసీ & ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు ఇచ్చారు. సంగారెడ్డి కలెక్టర్ పి. ప్రవీణ్య (2016 బ్యాచ్)ను రవాణా, రోడ్లు భవనాల శాఖ స్పెషల్ సెక్రటరీగా, నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ (2018 బ్యాచ్)ను ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, ఇంటర్ బోర్డు సెక్రటరీగా నియమించారు. ఇతర ముఖ్యమైన బదిలీలలో, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ జెండాగే హనుమంత్ కొండిబ (2016 బ్యాచ్)ను ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈఓగా బదిలీ చేశారు. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఉన్న కృష్ణ ఆదిత్య (2014 బ్యాచ్)ను పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శిగా నియమించారు. గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.ఎం. సంతోష్ (2017 బ్యాచ్)ను అదే శాఖ స్పెషల్ సెక్రటరీగా నియమించి, డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతల్లో కొనసాగేలా ఆదేశించారు. ఈ మార్పులతో పరిపాలనను మరింత గాడిలో పెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మిగిలిన అధికారులకు కూడా వివిధ శాఖల్లో కీలక బాధ్యతలు అప్పగించారు.

## సోమనాథ్ ఛటర్జీలా ఉంటారా? కర్ణుడిలా మిగిలిపోతారా?

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని, ఆయన వైసీపీ అధినేత చెప్పే ‘రూల్స్ బుక్‘ అమలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు తీవ్రంగా విమర్శించారు. ఎమ్మెల్సీల రాజీనామాలను ఏడాదిగా ఆమోదించకుండా, రాజకీయ దురుద్దేశంతో వాటిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హైకోర్టు ఆదేశాలను సైతం ధిక్కరించి, దేశ చరిత్రలోనే కోర్టుతో జరిమానా వేయించుకున్న తొలి చైర్మన్‌గా మోషేన్ రాజు అపఖ్యాతి మూటగట్టుకున్నారని ధ్వజమెత్తారు. మోషేన్ రాజు గత రెండు రోజులుగా తీసుకుంటున్న నిర్ణయాలు దారుణంగా ఉన్నాయని అశోక్ బాబు అన్నారు. జయమంగళ వెంకటరమణ వంటి వారు పార్టీ మారే ముందు నైతికంగా తమ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినా, దానిని ఏడాదిగా తొక్కిపెట్టడం కేవలం రాజకీయ కుట్రేనని ఆరోపించారు. ఒక ఎమ్మెల్సీ స్వచ్ఛందంగా పదవి వద్దని రాజీనామా ఇస్తే, దానిని పెండింగ్‌లో ఉంచి వేధించడం ద్వారా చైర్మన్ వ్యవస్థను పార్టీ కార్యాలయంగా మార్చేశారని విచారం వ్యక్తం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర సేవ(టిఆర్ఎస్) ఆవిర్భావం రోజే..

# టిఆర్ఎస్ లో విలీనమైన తెలంగాణ బతుకమ్మ పార్టీ.!

**- కల్వకుంట్ల కవితతో కలిసి నడవనున్న యువనేత కందాడి మణిపాల్ రెడ్డి.!**

**- యాదాద్రి భువనగిరి జిల్లాలో టిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తా- కందాడి మణిపాల్ రెడ్డి**





వార్త మిర్రర్ స్టేట్ బ్యూరో

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలలోని మునిరాబాద్ లో జరిగిన భారీ సభలో కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సేన (టిఆర్ఎస్) ఆవిర్భావ ప్రకటన రోజే ప్రముఖ యువ నేత కందాడి మణిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకుల తో భారీ సంఖ్యలో తెలంగాణ బతుకమ్మ పార్టీని టిఆర్ఎస్ లో విలీనం చేశారు, ఇకముందు ప్రజా సమస్యలపై, అవినీతి ప్రభుత్వంపై కల్వకుంట్ల కవిత గారి నాయకత్వంలో నడుస్తానని తెలిపారు కందాడి మణిపాల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సేన పార్టీని యాదాద్రి భువనగిరి జిల్లాలో బలోపేతం చేస్తానని తెలిపారు.రాబోయే ఎంపీటీసీ. జడ్పిటిసి ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు బరిలో నిలుపుతామని తెలిపారు

# కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయంలో భక్తులకు ప్రసాద వితరణ

**ఆలయానికి వచ్చే భక్తులకు సేవ చేయడమే మా లక్ష్యం - కపిల్ కుమార్ అగర్వాల్**

వార్త మిర్రర్ స్టేట్ బ్యూరో

కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో ప్రతి శనివారం కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో ఎన్నో సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఈరోజు ఘనంగా నిర్వహించారు, కృష్ణ గోపాల్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు సేవ చేయడమే మా లక్ష్యమని తెలిపారు. 11 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రముఖంగా ఆలయాల్లో, అనాథ శరణాయల్లో, అనాథ పాఠశాలల్లో, వృద్ధాశ్రమాలలో మా సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన, అన్న ప్రసాద వితరణ అక్రమాలతో పాటు వేసవిలో కాలినడకన వెళ్లి నిరుపేదలకు, కార్మికులకు, కర్షకులకు రిక్షా ఆటో డ్రైవర్లకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులు కోశాధికారి ఖుషి అగర్వాల్, సంయుక్త కార్యదర్శి మనోజ్ గుప్తా, సభ్యులు సంజయ్ ధనావత్, ఆకాష్ భావలే ,సతీష్ కుమార్ యాదవ్ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు




# జన్మదిన వేడుకలు- వివాహ వార్షికోత్సవ సంబరాలు కాదు...

# ఆరోజు అనాధ పిల్లల ఆకలి తీర్చాలి- కపిల్ కుమార్ అగర్వాల్





**ప్రతి ఒక్కరూ సోలిపేట ప్రకాష్ దంపతులను ఆదర్శంగా తీసుకోవాలి**

**వార్త మిర్రర్ స్టేట్ బ్యూరో**

వనస్థలిపురంలో కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో కాప్రా నివాసి ప్రముఖ సోలిపేట ప్రకాష్ తన వివాహ వార్షికోత్సవం సందర్భంగా అనాథ పిల్లలకు అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ ఆయనకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన తన జీవితకాలంలో ఇలాంటి ఎందరో అనాథ పిల్లలకు సేవ చేయాలని సమితి సభ్యులమైన మేము భగవంతుడిని ప్రార్థిస్తున్నాము. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి మనోజ్ గుప్తా, ఈసీ సభ్యులు సంజయ్ ధనావత్ మరియు ఆకాష్ ధవాలే తదితరులు పాల్గొన్నారు

# గుర్రపు డెక్కను తొలగించి, దోమల నివారణకు చర్యలు తీసుకోండి

**-మీర్పేట్ మాజీ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి : ఏప్రిల్ 25:- మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మాజీ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మరియు అయోధ్య నగర్ కాలనీ,ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ,ఎం ఎల్ ఆర్ కాలనీ, వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శుల మరియు కమిటీ సభ్యుల, వివిధ కాలనీ వాసుల, బస్తీ వాసుల ఆధ్వర్యంలో మీర్పేట్ జిహెచ్ఎంసి పరిధిలో గల మూడు చెరువులు గుర్రపుడెక్కలతో, దోమలను ఉత్పత్తి చేసే కర్మగారాలుగా, కాలుష్యం వెదజల్లే మురికి కొంపలుగా మారిన చెరువులను మరియు దోమలతో కూడిన వివిధ కాలనీలు నివసించడానికి వీలులేని , దుర్భరపరిస్థితిలో నివసిస్తూ దోమల కాటుకు గురైతూ కాలనీవాసులు వివిధ రోగాల భారీన పడుతున్న సందర్భంలో మరియు కొన్ని కోట్ల రూపాయలతో మూడు చెరువులను సుందరీకరణం చేసి వాకర్సులకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేసిన నిరూపయోగంగా మారిన సుందరీకరణ ప్రదేశాలు మరియు వాకింగ్ ట్రాక్స్ ఉదయం, సాయంత్రం వృద్ధులు, చిన్నారులు, వాకర్ వాకింగ్ చేస్తున్న సమయంలో నోరు తెరిస్తే నోట్లోకి వెళుతున్న దోమలు , కావున మూడు చెరువులలో గుర్రపు డెక్కను తొలగించి, దోమల నివారణకు సరైన చర్యలు తీసుకోవాల్సిందిగా డిప్యూటీ కమిషనర్ జిహెచ్ఎంసి బడంపేట్ సర్కిల్ 16 కార్యాలయంలో గల డి ఈ అభినవ్ శానిటేషన్ డిపార్ట్మెంట్ కివినతి పత్రం సమర్పించి, తక్షణమే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో 36 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ వివిధ కాలనీల అసోసియేషన్ కమిటీ సభ్యులు , అయోధ్య నగర్



కాలనీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు వేముల సత్యనారాయణ కాలనీ ముఖ్య సలహా దారులు బళ్లారి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ అధ్యక్షులు తులసి రెడ్డి ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, కాలనీ పెద్దలు విజయ్ కుమార్ ఎం ల్ ఆర్ కాలనీ జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి , కాలనీ సభ్యులు నాగభూషణం జనార్దన్ సత్యనారాయణ రఘు పట్నాయక్ మొదలగు వివిధ కాలనీ సభ్యులు పాల్గొనడం జరిగింది



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన- డా"ఆర్. శ్రీనివాస్

వార్త మిర్రర్ స్టేట్ బ్యూరోభువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన వరుగంటి నరసమ్మ ఇటీవల మృతి చెందగా ఈరోజు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, ఆర్.ఎస్.కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ఆర్. శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు




## భూపతిపూర్ లో హిందూ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 25 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్‌లో జరగనున్న హిందూ ఆధ్యాత్మిక సదస్సు హిందూ సమ్మేళనంకై కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఏప్రిల్ 28 మంగళవారం సాయంత్రం 6:00 నుండి రాత్రి 9:00 వరకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బృంద భజనలు, గోపూజ, హనుమాన్ చాలీసా పఠనం జరుపబడును అని తెలిపి అందరినీ ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం భావన, నాయకులు గుర్రం మహేందర్ గౌడ్, జక్కుల చంద్రశేఖర్, ఏనుగు ముత్యం రెడ్డి, అన్నవేని వేణు మరియు హిందూ సమ్మేళన సభ్యులు సంకోజి మహేష్, ఏలేటి రమేష్, జక్కుల ప్రసాద్, ఏనుగు గంగారెడ్డి, జక్కుల సాగర్, నూకల గంగాధర్, జగన్, మూర్తి, రమేష్, నర్సారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.




## మహిళా రిజర్వేషన్-డి లిమిటేషన్ బిల్లు వంచనలు-వాస్తవాలు పై సెమినార్


**.. సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 25

కేంద్ర ప్రభుత్వం డి లిమిటేషన్ చేయడం వల్ల దక్షిణ భారతదేశం రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని, అమర జీవితాలకు చౌటుప్పల్ మండల కేంద్రంలోని రంగారెడ్డి స్మారక భవనం లో శనివారం జరిగిన సెమినార్ ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మహిళల పట్ల మొదటి నుంచి చిత్తశుద్ధి లేదని మహిళా రిజర్వేషన్ బిల్లు ఆపడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వచ్చిన 12 సంవత్సరాల్లో రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను తీసుకురావడం, లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టి కార్మికులకు ఎనిమిది గంటల పని దినాన్ని పెంచి 12 గంటలు పని దినాన్ని చేయడం జరుగుతుందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులైనటువంటి ఆదాని, అంబానీ, లాంటి వారి ప్రయోజనం కలిగించే చట్టాలను ప్రవేశపెట్టి దేశ ప్రజలను తాకట్టు పెడుతుందని అన్నారు. మీకు ఒకటిన్నర జరిగింది మేడే కార్యక్రమాలను కార్మికుల లోపం ఘనంగా నిర్వహించుకుని ,ఈ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ సభకు సిపిఎం పార్టీ మండలం కార్యదర్శి గంగాదేవి సైదులు, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, రాగిరి కిష్టయ్య, నాయకులు ఆదిమూలం నందీశ్వర్, బొడ్డు అంజిరెడ్డి, సప్పిడి శ్రీనివాసరెడ్డి, తూర్పునూరు మల్లేశం, బోయ యాదయ్య, మహేష్, నాయకులు పాల్గొన్నారు..

## హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు

**భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 25

కాలేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంప పెట్టు లాంటిదని భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు యాదాద్రి భువనగిరి అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి అన్నారు. శనివారం రోజున పత్రిక ద్వారా మాట్లాడుతూ హైకోర్టు తీర్పుతో బి ఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలు బహిర్గతమ య్యాయన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై బురద జల్లడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుటిల ప్రయత్నాలను తక్షణమే మానుకోవాలని అన్నారు.వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు.

# ముమ్మాటికీ దక్షిణాది రాష్ట్రాల రాజకీయ అస్తిత్వంపై కేంద్రం చేస్తున్న దాడి,”

### డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదిపై కేంద్రం కుట్ర,మహిళా బిల్లు ఒక ఎన్నికల గారడీ.

### -- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం విమర్శ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 25

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) పేరుతో దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కాలని చూస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.చౌటుప్పల్‌లో సిపిఎం మండల , పట్టణ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ?”జనాభా నియంత్రణ పాటించి, అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ , కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలకు డీలిమిటేషన్ ఒక శాపంగా మారబోతోందనీ , జనాభాను విచ్చల విడిగా పెంచిన ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లు పెంచి, నిబంధనలు పాటించిన దక్షణాది రాష్ట్రాల సీట్లు తగ్గించడం అంటే.. అభివృద్ధిని అగౌరవపరచడమే అన్నారు .ఇది ముమ్మాటికీ దక్షిణాది రాష్ట్రాల రాజకీయ అస్తిత్వంపై కేంద్రం చేస్తున్న దాడి,” అని మల్లేశం విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రం చిత్తశుద్ధిని ఆయన ప్రశ్నించారు. “మహిళా బిల్లును –2023 సంవత్సరంలో పార్లమెంట్ ఆమోదించిన నుండి అమలు చేయకుండా ప చేతులు దులుపుకునీ ,జనాభా గణన, డీలిమిటేషన్ వంటి అంశాలకు ముడి పెట్టి మహిళలను మోసం చేస్తున్నది బిజెపి అని విమర్శించారు. మహిళా శక్తిని కేవలం ఓటు బ్యాంకుగా




చూస్తున్న బీజేపీ, తక్షణమే ఈ కోటాను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ డ్రామాలు ఆడుతోంది,” అని మండిపడ్డారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ, అధికారాలన్నీ కేంద్రం వద్దే ఉంచుకోవాలనే ‘ఏకఛత్రాధిపత్య’ ధోరణిని సీపీఎం సహించబోదని హెచ్చరించారు. డీలిమిటేషన్ వల్ల పార్లమెంటులో దక్షిణాది గళం బలహీనపడితే, భవిష్యత్తులో నిధుల కేటాయింపులో కూడా తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యమై పోరాడాలని



పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడానికి సీపీఎం ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి ?సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా ,రాయగిరి కిష్టయ్య, పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం సీనియర్ నాయకులు ఆదిమూలం నందీశ్వర్ ,బొడ్డు అంజిరెడ్డి, సప్పిడి శ్రీనివాసరెడ్డి, తూర్పునూరు మల్లేశం, బోయ యాదయ్య, మహేష్, నాయకులు పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు..

# కోరుట్ల గడిబురుజు స్థలాల్లో వీఎల్టీలు రద్దు చేసి మార్కెట్ యార్డు, పార్కు నిర్మాణం చేయాలని రాస్తారోకో ధర్నా.

### నిరసన దీక్షలకు తాత్కాలిక విరామం -- తదుపరి కార్యాచరణ కౌన్సిలర్ల సంతకాల సేకరణ.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఏప్రిల్ 25.కోరుట్లలో గడిబురుజు గ్రామకంఠ భూముల పరిరక్షణ కోసం అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష ఆశాజనకంగా ముగిసింది. ఐదు రోజుల పాటు నిరవధికంగా కొనసాగిన ఈ పోరాటం, ప్రజల ఐక్యత, పట్టుదల ప్రజల సహకారంతో కొనసాగింది.5వ రోజు దీక్ష లో కూరగాయల అమ్మే మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాంగ్రెస్ , ఎంఐఎం పార్టీలు దీక్షకు సంఘీభావం తెలిపారు. అనంతరం కార్గిల్ చౌక్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. గడి బురుజులు స్థలాలు కాపాడాలని, వీఎల్టీలు రద్దు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దాదాపు అరగంట పాటు రాకపోకలు స్తంభించాయి. ఈసందర్భంగా దీక్షలో పాల్గొన్న కోరుట్ల మున్సిపల్ చైర్పర్సన్ వసంత గంగాధర్ మాట్లాడుతూ గడిబురుజు స్థలాలలో నమోదైన వీఎల్టీలపై మున్సిపల్ అధికారులతో చర్చించి అన్ని పార్టీల సహకారంతో రద్దు చేయిస్తామని, ఆ స్థలాలను ప్రజా ప్రయోజనాల కు ఉపయోగపడేల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ్ రావు తో మాట్లాడి అభివృద్ధి చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కౌన్సిలర్లతో మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వీఎల్టీల రద్దు అంశాన్ని ప్రస్తావించి తీర్మానం చేయిస్తానని అలా కాని పక్షంలో అ వీఎల్టీల రద్దుకై జిల్లా కలెక్టర్ కు కౌన్సిల్ పక్షాన పిర్యాదు చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం నిరసన దీక్ష చేస్తున్న అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు చెన్న విశ్వనాథం, డాక్టర్ పేట భాస్కర్, ఎం డి



ముజాహిద్, చింత భూమేశ్వర్, ముజుబీర్ రహెమాన్, సుతారి రాములు, షాహేద్ మహ్మద్ షేక్ లకు కొబ్బరి బొండాలు ఇచ్చి దీక్ష విరమణ చేయించారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, టిడిపి ఇంచార్జీ మానుక ప్రవీణ్, బిసి సంఘాల నేత శికారి గోపి, మహిళా నాయకురాలు హన్మక్కతో పాటు దాదాపు 50 మంది మహిళలు పాల్గొన్నారు.




# మధ్యవర్తుల దళారులపై కేసు నమోదు

దేవరకొండ ఏప్రిల్ 25 వార్త మిర్రర్:::::

దేవరకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల పేరు చెప్పి బాధితుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై చీటింగ్ కేసు నమోదు చేస్తున్నట్టు సిఐ వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిఐ తెలిపిన దేవరకొండ మండలం తాటికోల్ గ్రామానికి చెందిన భార్యాభర్తల గొడవల విషయంలో అదే గ్రామానికి చెందిన పెద్దమనుషులు జూలూరు రేణు గౌడ్, వెంకటయ్యలు బాధితుల నుండి వారి గొడవల విషయంలో దేవరకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ని పోలీసు వారు లక్ష రూపాయలు అడుగుతున్నారని బాధితుల నుండి వసూలు చేశారు. ఈ విషయంపై బాధితులు పోలీసు వారిని సంప్రదించగా పెద్ద మనుషులుగా చలామణి అవుతూ తన వద్ద పోలీసు వారు అడుగుతున్నట్టు లక్ష రూపాయలు వసూలు చేశారని ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు ఫిర్యాదు ఇవ్వడంతో దేవరకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇలాంటి దళారులపై కేసు నమోదు చేశారు. అదేవిధంగా సి ఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో బాధితులకు ఎటువంటి ఫిర్యాదులు ఉన్న స్టేషన్లో మధ్యవర్తులను దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన తెలిపారు. బాధితులు పోలీస్ స్టేషన్ ఆశ్రయించి పోలీసువారి సేవను ఉచితంగా పొందాలని బాధితులు వారి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తామని వారు విజ్ఞప్తి చేశారు.

# రాయికల్ లో హిందూ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ...

### శ్రీ.శ్రీ.శ్రీ రాధామనోహర్ దాస్ స్వామిజీ ఆగమనం...

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 25

హిందూ సమ్మేళన సమితి రాయికల్ పట్టణ శాఖ 6,వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం కరపత్రం ఆరవ వార్డు కౌన్సిలర్ వేముల మౌనిక రాము, సమ్మేళన సమితి రాయికల్ పట్టణ అధ్యక్షులు ఎనగందుల రమేష్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో గల శ్రీ సరస్వతి శిశుమందిర్ ఈ నెల–28 మంగళవారం సాయంత్రం సాయంత్రం 5. 30 గంటల నుండి జరుగుతున్న ఆద్యాత్మిక మహోత్సవం కార్యక్రమం జరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఇంటి నుండి మహిళామూర్తులు మంగళహారతులతో రావాలని, మంగళహారతులతో వచ్చిన వారికి శ్రీగోమాతా ప్రతిమలు అందజేసి వేదపండితుల చేత గోపూజ చేయించడం జరుగుతుందని, భజన, సామూహిక శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం వుంటుందని, ఈ కార్యక్రమాలలో పాల్గొనే వారి యొక్క సకల గ్రహదోషాలు, భూత,ప్రేత పిశాచాలు, నరదిష్టీ తొలగిపోయి సర్వసంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. ఆధ్యాత్మిక గురువు శ్రీ శ్రీ శ్రీ రాధామనోహర్ దాస్ స్వామిజీ అనుగ్రహ భాషణం ఉంటుందని, అలాగే ప్రధాన వక్త జిన్నా సత్యనారాయణ రెడ్డి, మహిళావక్త బౌద్ధిక్ వుంటుందని అన్నారు. మంగళవారం అందరు తమ తమ ఇండ్లలో అలుకు చల్లుకుని ఇంటిల్లిపాదు అందరు రావాలని అన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పట్టణంలోని



మహిళా మూర్తులు అందరు మంగళహారతులతో రావాలని, మండలం లో గల శ్రీహనుమాన్ భక్తులు వచ్చి సామూహిక చాలీసా పారాయణం లో పాల్గొనాలని, వచ్చిన భక్తులకు భోజన వ్యవస్థ కలదని వేలాదిగా తరలివచ్చి కార్యక్రమం విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో వేముల లక్ష్మీకాంతం, సామల్ల సతీష్, వేల్పుల స్వామి యాదవ్, రాజేశం, మహేష్, నరేష్, అశోక్, లక్ష్మీనారాయణ, అరుణ, శంకరమ్మ, మౌనిక, అన్నపూర్ణ, లహరి, అనూజ, రచన, రమ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు బిగ్ అలర్ట్.. వీరికి పీఎం కిసాన్ నిలిపివేత.. కారణం ఏంటంటే..!

రైతులకు బిగ్ అలర్ట్.. ఈ రైతులకు పీఎం కిసాన్ నిధులను నిలిపివేయనుంది. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం రైతుల అకౌంట్లో 22వ విడత డబ్బులు జమ చేసింది. అయితే తదుపరి విడత 23వ విడత కోసం ఎదరు చూస్తున్నారు. చాలా మందికి గత విడత డబ్బులు జమ చేలేదు ప్రభుత్వం. కొన్ని కారణాలతో వాయిదాను నిలిపివేసిన కేంద్రం.. కేంద్ర ప్రభుత్వ రైతుల కోసం అమలు చేస్న?న్న పథకాల్లో పీఎం కిసాన్ స్కీమ్ ఒకటి. ప్రతి సంవత్సరం రైతులకు ఆర్థిక సాయం అందిస్తోంది కేంద్రం. అది కూడా మూడు విడతల్లో 2 వేల రూపాయల చోప్పున మొత్తం ఏడాదికి రూ.6000 అందిస్తోంది కేంద్రం. ఇప్పటి వరకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన 22వ విడత అందుకున్న రైతులు ఇప్పుడు 23వ విడత కోసం వేచి ఉన్నారు.ఈ తప్పు చేస్తే 23వ విడత రాదు:ఇప్పటి వరకు 22వ విడత డబ్బులు అందుకున్న రైతులు.. ఇప్పుడు 23వ విడత రావాలంటే కొన్ని పనులు చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే చిన్నపాటి పొరపాట్లతో రైతులకు డబ్బులను నిలిచివేసింది. అదే కేవైసీ. ఈ కేవైసీ పూర్తి చేయని రైతులకు గత విడత డబ్బులను నిలిపివేసింది. దీంతో వారి బ్యాంకు అకౌంట్‌కు ఆధార్ లింకు చేయడం, ఫోన్ నంబర్ అప్‌డేట్ చేయడం తప్పనిసరి. ఈ కేవైసీ వివరాలు చేయని రైతులు తప్పనిసరి కేవైసీ అప్‌డేట్ చేసుకోవడం మంచిది. అయితే గత విడత అందుకోలేని రైతులు అప్‌డేట్ చేసుకున్న తర్వాత కేంద్రం పరిశీలించి తర్వాత వారి అకౌంట్‌లో డబ్బులు జమ చేయనుంది. అయితే గత విడతకంటే ముందు నుంచి కేవైసీ చేసిన రైతులకు పీఎం కిసాన్ డబ్బులు అందవని గుర్తించుకోండి. వచ్చే 23వ విడత కూడా అందదు. కేవైసీ పూర్తి చేయని రైతులకు పీఎం కిసాన్ డబ్బులను నిలిపివేస్తోంది కేంద్రం.ఈ పథకం నుండి ప్రయోజనం పొందాలంటే, మీరు మీ ఆధార్ కార్డును మీ బ్యాంక్ ఖాతాకు లింక్ చేయాలి. అదనంగా, పాన్ కార్డ్ వెరిఫికేషన్, మీ బ్యాంక్ ఖాతాతో ఏవైనా సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి. అలా చేయడంలో విఫలమైతే నిధులను స్వీకరించడంలో గణనీయమైన ఇబ్బందులు తలెత్తవచ్చు.ఇంట్లో కూర్చొని మీ స్థితిని ఇలా తనిఖీ చేయండి:మీరు మీ ఇంటి నుండే కిసాన్ యోజన కింద మీ స్థితిని తనిఖీ చేయవచ్చు. దీని కోసం ముందుగా అధికారిక వెబ్‌సైట్ జూఎనిఅయిఖఅ.స్త్రశీజ.ఱఅ ని ఓపెన్ చేయండి. హోమ్ పేజీలో “ఖఅశీష్‌శీబతీ సొఫ్ఖబం”ను ఎంపికపై క్లిక్ చేయండి. ఇక్కడ మీరు మీ రిజిస్ట్రేషన్ నంబర్‌ను నమోదు చేయాలి. మీకు మీ రిజిస్ట్రేషన్ నంబర్ గుర్తులేకపోతే, “మీ రిజిస్ట్రేషన్ నంబర్ తెలుసుకోండి” అనే ఆప్షన్‌పై క్లిక్ చేయడం ద్వారా మీ మొబైల్ నంబర్ లేదా ఆధార్ నంబర్‌ను ఉపయోగించి మీరు దానిని కనుగొనవచ్చు.

# దేవరకొండ పోలీస్ స్టేషన్ లో కలకలం

### పోలీసుల పేరుతో దళారుల దందా::::::

దేవరకొండ ఏప్రిల్ 25 వార్త మిర్రర్::::::

నల్గొండ జిల్లా దేవరకొండ మండలం తాటికోల్ గ్రామంలో పోలీసుల పేరుతో దళారులు సాగిస్తున్న వసూళ్ల పర్వం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. భార్యాభర్తల మధ్య తలెత్తిన వివాదాన్ని పరిష్కరిస్తామని నమ్మబలికి, బాధితుడి నుంచి భారీ మొత్తంలో నగదు వసూలు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

### అసలేం జరిగిందంటే?

తాటికోల్ గ్రామానికి చెందిన జూలూరు నగేష్ అనే వ్యక్తికి తన భార్యతో గొడవలు జరుగుతున్నాయి. ఈ వివాదాన్ని పరిష్కరించే క్రమంలో గ్రామ పెద్దగా చెప్పుకునే జూలూరు రేణు గౌడ్ మధ్యవర్తిత్వం వహించారు. ఈ క్రమంలో, సర్కిల్ ఇన్ స్పెక్టర్ (జ×) కి ఇవ్వాలని, అప్పుడే కేసు సద్దుమణుగుతుందని నమ్మబలికి నగేష్ వద్ద నుంచి ఒక లక్ష రూపాయలు తీసుకున్నట్లు బాధితుడు ఆరోపిస్తున్నారు.

### వరుస ఆరోపణలు - అధికారుల పేరు దుర్వినియోగం

గతంలో కూడా సదరు వ్యక్తులు సీఐ పేరు చెప్పి ఇలాగే వసూళ్లకు పాల్పడినట్లు సమాచారం. పోలీసు అధికారుల ప్రమేయం ఉందో లేదో తెలియదు కానీ, వారి పేరును అడ్డం పెట్టుకుని గ్రామస్థుల మధ్య పంచాయతీల్లో దళారులు చక్రం తిప్పుతుండటం పట్ల స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.తన వద్ద నుండి లక్ష రూపాయలు వసూలు చేసి మోసం చేశారని బాధితుడు నగేష్ పోలీసులకు ఫిర్యాదు




చేశారు.ఈ వ్యవహారంపై బాధితుడు స్వయంగా సీఐని కలిసి ఫిర్యాదు చేయగా, పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

### విచారణలో తేలాల్సిన నిజాలు

నిజంగానే ఈ దందాలో పోలీసుల పాత్ర ఉందా? లేక దళారులు అమాయక ప్రజలను భయపెట్టి పోలీసుల పేరుతో జేబులు నింపుకుంటున్నారా? అన్న కోణంలో విచారణ జరగాల్సి ఉంది. గ్రామాల్లో ఇలాంటి మధ్యవర్తుల మోసాలకు గురికావద్దని, నేరుగా పోలీసులను ఆశ్రయించాలని ఉన్నతాధికారులు సూచిస్తున్నారు.